మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 15-09-2025 | సంపుటి : 14 | సంచిక :100 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 15-09-2025 | Volume :14 | Issue:100 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


## మేడారంలో సీతక్క పర్యటన..
## ప్రతిపక్షాలకు స్ట్రాంగ్ కౌంటర్...



**ములుగు సెప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్)** మేడారం మహాజాతర నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. ఈ మేరకు ఆమె మేడారంలో పర్యటించారు. స్థానిక ఎస్పీ శబరీష్‌తో బైక్‌పై తిరుగుతూ పనులను పర్యవేక్షించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వచ్చే ఏడాది జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నామని సీతక్క ధీమా వ్యక్తం చేశారు.మేడారం జాతరపై ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు మానుకోవాలని సీతక్క కౌంటర్ ఇచ్చారు. కొందరు స్వార్థం కోసం మేడారంపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గద్దెలు మారుస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుది డీపీఆర్ ఇంకా సిద్ధం కాలేదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే తుది డిజైన్లు ఫైనల్ అవుతాయని వివరించారు.

ఈ మహా మేడారం జాతరకు రూ.150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామని చెప్పుకొచ్చారు. మేడారంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని మంత్రి సీతక్క గుర్తు చేశారు.

# జూబ్లీహిల్స్
# ఉప ఎన్నికపై సమీక్ష



**హైదరాబాద్, సెప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్)** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికలపై ప్రభావం చూపిస్తుందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ పని చేయాలంటూ వారికి దిశానిర్దేశం చేశారు. ఆదివారం నాడు హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పార్టీలోని అగ్రనేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతోపాటు మనం చేసిన అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ప్రచారం చేయాలని సూచించారు.పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని వారికి వివరించారు. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందనే భరోసా ప్రజల్లో కల్పించాల్సి ఉందన్నారు. అలాగే జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందనే నమ్మకాన్ని సైతం ప్రజల్లో కల్పించాల్సిన ఆవశ్యకతను వారికి సీఎం రేవంత్ వివరించారు.అయితే జూబ్లీహిల్స్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో దిగే అభ్యర్థి ఎవరనే విషయాన్ని ఏఐసీసీ చూసుకుంటుందన్నారు. అందుకు సంబంధించిన ప్రక్రియను ఇప్పటికే అగ్రనాయకత్వం ప్రారంభించిందని స్పష్టం చేశారు. ఇక పార్టీ విజయం కోసం పని చేయాల్సిన గురుతర బాధ్యత మీపై ఉందని వారికి సూచించారు. మీ పని తీరు, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు తాను సమాచారం తీసుకుంటానని వారితో సీఎం రేవంత్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలని మంత్రులతోపాటు పార్టీలోని సీనియర్లకు సూచించారు.

ఇక ఈ ఉపఎన్నిక గెలుపు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని ఇప్పటికే పలు సర్వేలు స్పష్టం చేశాయని వారికి వివరించారు. గత సర్వేల కంటే కూడా ప్రస్తుతం మనం చాలా మెరుగయ్యామన్నారు. మరోవైపు సానుభూతి ఎజెండాగానే ఈ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రచారానికి వెళ్తుందన్నారు. కానీ మనం మాత్రం అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ఎన్నికల ప్రచారం చేయాల్సి ఉందంటూ వారికి స్పష్టం చేశారు.

## అస్సాంలో భూకంపం..

**డిన్పూర్ ఎప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్)** అస్సాంలో ఆదివారం నాడు భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.8గా నమోదైంది. ఉదల్‌గిరి జిల్లాకు 16 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందని సంబంధిత అధికారులు గుర్తించారు. భూమికి 5 కిలోమీటర్ల లోతున ఇది సంభవించినట్టు అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో పశ్చిమ బెంగాల్, భూటాన్‌లోనూ ప్రకంపనలు వచ్చాయి. అస్సాంలో భూకంపం సంభవించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారని, పలువురు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారని తెలుస్తోంది. పరిస్థితిని డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందాలు చురుకుగా సమీక్షిస్తున్నాయి. కాగా, ఈ ఘటనలో ఎవరూ గాయపడినట్టు సమాచారం లేదని, తమ టీమ్‌లు అప్రమత్తంగా ఉన్నాయని సీనియర్ అధికారి ఒకరు తెలిపారుఉదల్ గిరిలో 5.6 తీవ్రతతో భూకంపం సంభవించిందని, అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం ఉందని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ (%ఎఱఎఝత్ఖ దీఅంఝ వాష్ఘుతీఝ%) సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని తెలిపారు. అస్సాంలో భూకంపం సంభవించిందని, ప్రజల భద్రత కోసం ప్రార్థిస్తున్నానని కేంద్ర మంత్రి, మాజీ ముఖ్యమంత్రి సర్బానంద్ సోనోవాల్ సోమాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం అస్సాం పర్యటనలో ఉన్నారు.





## గ్రూప్-1 పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి



**హైదరాబాద్, సెప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్)** గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరీక్షల నిర్వహణలో ప్రభుత్వానికి స్పష్టత లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా యువతకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్‌ల కోసం ఎదురుచూస్తున్నారని, యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ దీక్షకు దిగకముందే ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇవ్వాలన్నారు. ఈ మేరకు శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వానికి రాంచందర్‌రావు విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్‌లో దంచికొడుతున్న వర్షం..

**హైదరాబాద్, సెప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్)** హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, అమీర్ పేట, ముషీరాబాద్, తార్నాక, లక్డీకాపూల్, కాచిగూడ తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. ఆదివారం మధ్యాహ్నం కాస్త ఎండగానే ఉన్నా.. సాయంత్రం మాత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇక ఈ వర్షం కారణంగా... రహదారులు జలమయం అయ్యాయి. ప్రధాన రహదారుల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అలాగే ద్విచక్ర వాహనదారులు మాత్రం ఫ్లైఓవర్ల కింద భారీ వర్షానికి తలదాచుకున్నారు.మరోవైపు భారీ వర్షం కారణంగా.. హైడ్రా, జీహెచ్ఎంసీతోపాటు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. అయితే భారీ వర్షాల కారణంగా రహదారులపై నీరు నిలిస్తే.. మ్యాన్ హోల్స్ తెరవద్దంటూ ఇప్పటికే ప్రజలకు



నగర పాలక సంస్థ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.దీంతో భారీగా నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో.. జీహెచ్ఎంసీ బృందాలు మ్యాన్స్ హోల్స్ తీసి.. వర్షపు నీరు నాలాలోకి వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు. మరోవైపు భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.

## కేటీఆర్ విసుర్లు...



**హైదరాబాద్, సెప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్)** రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం ఘటన జరిగి 200రోజులు దాటినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 200రోజులు దాటినా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆరు మృతదేహాలను ఇప్పటికీ వెలికి తీయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు మాజీ మంత్రి కేటీఆర్. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంలో చనిపోయిన బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పరిహారం కూడా అందించలేదని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్నపాటి సమస్యలకే జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందాన్ని పంపించి హంగామా సృష్టించిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఎస్ఎల్‌బీసీ ఘటనపై దర్యాప్తు చేయడానికి ఎందుకు ఒక్క బృందాన్ని కూడా పంపలేదని ప్రశ్నించారు మాజీ మంత్రి కేటీఆర్. బీజేపీ బడే భాయ్(ప్రధానమంత్రి నరేంద్రమోదీ) ఎప్పుడూ కూడా.. తెలంగాణలో కాంగ్రెస్ చోటే భాయ్‌ని(సీఎం రేవంత్‌రెడ్డి) ఎందుకు కాపాడుతున్నారని నిలదీశారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన రోజున, ఎస్ఎల్‌బీసీ ప్రమాదంలో చనిపోయిన ఆ ఆరు కుటుంబాల సభ్యులకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా కల్పించారు. ఆ ఆరుగురి ప్రాణాలను బలిగొన్న వారికి శిక్ష పడేలా చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ విధ్వంసం చేసిన ప్రతి దానితో పాటు ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడానికి గల కారణాలకు తాము అధికారంలోకి రాగానే సమాధానాలు రాబడతామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## వ్యూహం మారింది.. గేరు మార్చింది.. వారి విషయంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్..

తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను వదిలిపెట్టేదే లేదంటోంది బీఆర్ఎస్. అన్ని వైపుల నుంచి ఒత్తిడి తెచ్చి.. కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇప్పటివరకు అసెంబ్లీ వేదికగా కొట్లాడడం.. సుప్రీంకోర్టులో న్యాయం పోరాటం చేయడం ద్వారా ప్లాన్-%ూ%, ప్లాన్-%దీ%ని అమలు చేసింది. ఇప్పుడు.. నీ ఇంటికొస్తా.. నీ నట్టింటికొస్తా అన్నట్లు.. ప్లాన్-%జ%తో.. ఏకంగా ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనే తాడోపేడో తేల్చుకునేందుకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే.. ముందుగా.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల గడ్డ నుంచి గర్జన స్టార్ట్ చేసింది. గద్వాల గర్జన సభకు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కాంగ్రెస్ పార్టీలో చేరిన కృష్ణమోహన్‌రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు. పార్టీ మార్పుపై గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ సెటైర్లు వేశారు.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప

2లో



# వ్యూహం మారింది.. గేరు మార్చింది.. వారి విషయంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్..

ఎన్నికలు రావడం ఖాయమన్నారు కేటీఆర్. అయితే.. ఈ లోపే 10మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి.. ఎవరి సత్తా ఏంటో తేల్చుకునేందుకు సిద్ధమా అని రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు.

ఇక.. 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలన్న కేటీఆర్ కామెంట్స్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కౌంటర్ ఇచ్చారు. రేవంత్‌కు సవాల్ విసిరే ముందు గతాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.మొత్తంగా.. తెలంగాణలోని ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో బీఆర్ఎస్ అసెంబ్లీలో, సుప్రీంకోర్టులో పోరాటం చేస్తూనే.. ఇప్పుడు ప్లాన్-%జ% వ్యూహాన్ని స్టార్ట్ చేయడం మరింత ఆసక్తి రేపుతోంది. అయితే.. ఫిరాయింపుల విషయంలో ఫ్లాష్ బ్యాక్‌కు వెళ్లాలంటూ కౌంటర్ ఎటాక్‌కు దిగిన కాంగ్రెస్.. బీఆర్ఎస్ ప్లాన్-%జ% వ్యూహంపై ఎలా ముందుకెళ్తుందో చూడాలి.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ గోడిశాల సోమయ్య జన్మదిన వేడుకలు



**మేడిపల్లి ,సెప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్):** మేడిపల్లి మండల టి యు డబ్ల్యూ జే హెచ్ 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్, నమస్తే హైదరాబాద్ దినపత్రిక ఎడిటర్ గోడిశాల సోమయ్య జన్మదిన వేడుకలు ప్రెస్ క్లబ్బు సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు . క్లబ్ సభ్యులు శాలువ కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ జన్మదిన వేడుకలో క్లబ్ సభ్యులు రాజపేట నవీన్ చారి, జిఎం కిషోర్, సిహెచ్ రఘు, బి మల్లేష్, కూరెళ్ళ అరుణ్, రాంబ్రహ్మం పాల్గొన్నారు.

## జర్నలిస్టు బుచ్చిరెడ్డి కుమార్తె వస్త్రాలంకరణ వేడుక

### ఈ వేడుకకు హాజరైన మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు..



**మేడిపల్లి ,సెప్టెంబర్ 14 (నమస్తే హైదరాబాద్):** మేడిపల్లి మండలం ప్రెస్ క్లబ్ సభ్యుడు క్విక్ టుడే దినపత్రిక ఎడిటర్ బుచ్చిరెడ్డి కుమార్తె వస్త్రాలంకరణ వేడుక ఎన్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా కుటుంబ సభ్యులు, వివిధ రాజకీయ నాయకుల, స్నేహితుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకకి ప్రెస్ క్లబ్ సభ్యులు, గోడిశాల సోమయ్య, నాగభూషణ చారి, నవీన్ చారి, కిషోర్, అరుణ్, రాంబ్రహ్మం,రఘు, మల్లేష్ పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ స్టేట్ గవర్నర్ తో అధికారికంగా ఘట్కేసర్ లైన్స్ క్లబ్ ప్రారంభోత్సవం






**ఘట్కేసర్ సెప్టెంబర్ 13 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్లో లయన్స్ క్లబ్ స్టేట్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య చేతుల మీదగా ఘట్కేసర్ లయన్స్ క్లబ్ మెంబర్స్ అధికారికంగా నియమతులయ్యారు. మేడిపల్లి ప్రెసిడెంట్ లయన్ కేశవ నాదం గౌడ్ ఆధ్వర్యంలో సారా శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షుడిగా, కార్యదర్శిగా బచ్చు ప్రమాద్ గుప్తా, ట్రెజరర్ గా సన్నిధి కృష్ణ ప్రసాద్ ఎన్నుకోగా, రేసు లక్ష్మారెడ్డి ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్, హిమబిందు సెకండ్ ప్రెసిడెంట్, లంబ సత్యనారాయణ థర్డ్ వైస్ ప్రెసిడెంట్, బచ్చు నరేష్ గుప్తా మెంబర్షిప్ చైర్పర్సన్, లక్ష్మారెడ్డి క్లబ్ అడ్మినిస్ట్రేటర్, మమత శర్మ జాయింట్ సెక్రెటరీ, సగ్గు వేణుమాధవ్ క్యాంప్ చైర్పర్సన్, రవి కుమార్ యాదవ్ క్యూస్ట్ చైర్పర్సన్, కే రామ్మోహన్ సర్వీస్ చైర్పర్సన్, లక్ష్మీ నేత అడిషనల్ సెక్రెటరీ, రవిశంకర్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్, స్థిత ప్రజ్ఞ లియో చైర్పర్సన్, మాధవి ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్, జంగయ్య హంగర్ రిలీఫ్ చైర్పర్సన్, రాఘవేందర్ ఐటీ చైర్పర్సన్, కిరణ్ కుమార్ పి ఆర్ ఓ, శ్రీధర్ మార్కెటింగ్ చైర్పర్సన్, మహేందర్ రెడ్డి బ్లడ్ డొనేషన్ చైన్ పర్సన్, డైరెక్టర్లుగా బండారి శ్రీనివాస్ గౌడ్, సారా రాజు, కమలాకర్, నాంపల్లి సంతోష్, కేదారేశ్వర్, అమృతం శ్రీనివాస్, నర్సింగ్ రావు, రవీందర్ ఎన్నుకొని వారిని శాలువా కప్పి, మెమెంటో ఇచ్చి సత్కరించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఇంత ఎంత పెద్ద బాధ్యత ఇచ్చిన క్లబ్ యాజమాన్యానికి, క్లబ్ నెంబర్స్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తొండలో ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు



**తిరుమలగిరి ( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి) :** తిరుమలగిరి మండల కేంద్రంలో సిపిఐ తిరుమలగిరి మండలం సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అవరోత్సవాలు తొండలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్లముల యాదగిరి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1948 సంవత్సరంకు ముందే తెలంగాణ నైజాం సంస్థానం పేరున ఒక ప్రత్యేకమైన రాజ్యాంగంగా ఆనాడు నిజాం రాజు పరిపాలించేవారు.అది నిరంకుశంగా పరిపాలన కొనసాగింది.నిజాం ప్రభు కింద దొరలు, దేశముకులు భూస్వాములు,దేశ్ పాండేలు, లక్షల ఎకరాలు వారి కింద ఉంచుకొని గ్రామాల లో వెట్టి చాకిరి, బానిసత్వం చేయించుకునేవారు. ఎవరైనా వెట్టి చేయకపోతే వారిని గుండాలతో కొట్టించేవారు. మహిళ పైన అత్యాచారం చేసేవారు. ఈ ఇబ్బందులకు కారకైన వాళ్లను గ్రామాల్లో ప్రజలంతా కమ్యూనిస్టు పార్టీ,ఆంధ్ర మహాసభ పిలుపునందుకొని భూమియే ప్రధానంగా భూమికోసం,బుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని ప్రజలంతా గ్రామాల్లో దొరలపై తిరుగుబాటు చేసి ఆయుధాలతో పోరాటాలు చేసినారు. అట్టి పోరాటంలో కౌసల్య దేవికి వ్యతిరేకంగా ధర్మ బిక్షం, భీమిరెడ్డి నరసింహారెడ్డి,దాయం రాజిరెడ్డి, గుంతకండ్ల పిచ్చిరెడ్డి,మూల అనంతరెడ్డి,పోరెళ్ల దాసు, మల్లు స్వరాజ్యం,చాకలి ఐలమ్మ,దొడ్డి కొమురయ్య, నల్ల నరసింహ తదితరులు అందరూ పోరాటం చేసి ఇక్కడ దొరల నుండి ప్రజలకు విముక్తి చేశారు. వారి పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి పంచి 3000 గ్రామాలను గ్రామా రాజ్యాలుగా విముక్తి చేశారు. 4,500 మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు వారి అమూల్యమైన ప్రాణాలు ను అర్పించారు. ఇలాంటి మహోన్నతమైన పోరాటమును కొంత మంది మతోన్మాదులు హిందువులకు మరియు ముస్లింలకు జరిగిన పోరాటంగా చరిత్రను తప్పుదారి పట్టిస్తూ ఉన్నారు. అందుకనే ఈ పోరాట చరిత్ర భావితరాలకు తెలియజేయుటకు సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ పోరాట అవరోత్సవాలను జరిపి పోరాట చరిత్రను అందరికీ తెలియజేస్తుందని అన్నారు. నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు అధిక ధరను పెంచి సామాన్య ప్రజల జీవన విధానం పై పెనుబారం వేస్తున్నారని, రాజ్యాంగపరంగా ఉండవలసిన హక్కులను అనేక చట్టాలను సవరణ చేసి రైతు, కార్మిక చట్టాలను కాల రాస్తున్నారని అన్నారు. కాబట్టి చీలికల చేరిన కమ్యూనిస్టులు అందరూ కలిసి ప్రజాపోరాటాలు నిర్వహించి కమ్యూనిస్టులు ఐక్యతను చాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తీపిరాల శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇక్బాల్, గిరిజన సమాఖ్య తుంగతుర్తి నియోజకవర్గం కార్యదర్శి మనోజ్ కుమార్, సత్తయ్య,బోండ్ల వెంకన్న, కనుక అశోక్,శ్రీరాములు,ఎండి మునిసా, రామస్వామి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో రోడ్డు పనుల పర్యవేక్షణ



**పీర్జాదిగూడ (నమస్తే హైదరాబాద్) :** పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని ఐదవ డివిజన్ పర్వతాపురం పోచమ్మకుంట చెరువుపై జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పీఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగుతుర్తి రవి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని పర్యవేక్షించారు మరియు నాణ్యత ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, గీతా కార్మిక సంఘం అధ్యక్షులు దేశగోని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మునికుంట్ల సహదేవ్ గౌడ్, మాజీ వార్డు నెంబర్ బద్దం మల్లారెడ్డి, పీఎంసీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొడిగె సాయిరాం గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుముల శంకర్ రెడ్డి, బైరు వెంకటేష్ గౌడ్, పర్వతం నరహరి, చిలుముల అంజి రెడ్డి, మర్రి అంజి రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు మల్లికార్జున కాలనీ వాసులైన దేవులపల్లి అశోక్, నల్ల వీరయ్య, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి గౌడ్, గుండ్లపల్లి మల్లికార్జున్ గౌడ్, ఎరుకలి శరత్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

# 5వ రోజుకు చేరిన రిలే నిరహార దీక్ష



**ఘట్కేసర్ సెప్టెంబర్ 13 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట రైతు పోరాట సమితి ఆధ్వర్యంలో ఐదో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష. రైతులకు రుణమాఫీ అయ్యేదాకా దీక్ష విరమించేది లేదని, ఈరోజు దీక్షలో పడమటి శ్రీనివాస్ రెడ్డి, గుండ్ల పందరి, బొక్క చెన్నారెడ్డి, ఒక్కసారి రెడ్డి, బొక్క సత్తిరెడ్డి కూర్చున్నారు. రిలే నిరాహార దీక్షలో భాగంగా ఐదవ రోజు కొమ్మిడి మైపాల్ రెడ్డి, యేసు లక్ష్మారెడ్డి, దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు.

# తిరుమలగిరి జెడ్పిహెచ్ఎస్ ఎస్ఎస్ సి 1969బి70 పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి :(నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం నాడు 1969 ,70 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమావేశం, మూల సోమిరెడ్డి తిరుమలగిరి మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం దామెర శ్రీనివాస్ పాల్గొనగా ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు దశరథరెడ్డి మూల అమృత రెడ్డి మంద పద్మా రెడ్డిలను సార్ వాళ్ళతో ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులుకోడూరు సరళాదేవి మూల మోహన్ రెడ్డి, సంకేపల్లి నరసింహారెడ్డి, ఆర్ వెంకటరమణారావు నిర్మాల మల్లయ్య వై మదనాచారి . అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కోడూరు సరళాదేవి మైక్ సెట్, సంకేపల్లి నరసింహారెడ్డి వాటర్ ప్లాంట్ ను బహుకరించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత అనుభవాలను బాల్య అనుభవాలను నెమరు వేసుకొని తమ జీవిత అనుభవాలను పంచుకున్నారు.

# ఘనంగా ఫోటో టెక్ ట్రేడ్ షో పోస్టర్ ఆవిష్కరణ



తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి): తిరుమలగిరి మండల కేంద్రంలో ఈ నెల 19,20,21 న హైదరాబాద్ లోని నార్సింగ్ లో జరిగే ఫోటో టేక్ ట్రేడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరుతూ తిరుమలగిరి మండల కేంద్రంలోని చౌరస్తా లో ఫోటో టేక్ టెడ్ షో పోస్టర్ ను ఎస్సై వెంకటేశ్వర్లు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజితో వస్తున్న కెమెరాలతో ఫోటో గ్రాఫర్ దినదినం అభివృద్ధి చెందాలని,మండలంలోని ఫోటో గ్రాఫర్లకు స్థానిక పోలీసులు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి, జిల్లా మాజీ కోశాధికారి లాలు, మండల అధ్యక్షులు సుంకరి సుధీర్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి సన్నీ, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, ఉపాధ్యక్షులు పర్శరాములు, కుటుంబ భరోసా ఇంచార్జి అర్జున్, సీనియర్ ఫోటో గ్రాఫర్ లు కిష్టు నాయక్, గంగాధర్, యాదగిరి,అశోక్,వెంకట్, శ్యామ్, శ్రీను, రామేష్, శ్రీను, కుషిల్, రమేష్, హరీష్,జియా, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ శ్రీనగర్ కాలనీలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

## - పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.ఏ. జలీల్ పాషా





**ఉప్పల్, సెప్టెంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా రామంతపూర్ శ్రీనగర్ కాలనీలో ఆదివారం మిలాద్ ఉన్ నబి వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు.

ఎండీ. వాషిద్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ జలీల్ పాషా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జలీల్ పాషా మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అల్లా ఆశీస్సులు అందరి మీద ఉండాలని కోరుతున్నానని అన్నారు. ప్రవక్త సూచించిన విధంగా ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో రియాజ్, రహీం, అఫ్సర్, మొయిన్, చింటూ, ఇస్మాయిల్, జహంగీర్, సలాం, సాజిద్, అబ్దుల్ కలామ్, మొహమ్మద్ తాఫీక్, రఫీక్, మహమ్మద్, ఎండీ. ముస్తాక్, ఎండీ. బురాన్ జిల్లు, మహమ్మద్ అఫ్రిద్, శాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన ఆంధ్ర నాట్య ప్రదర్శన





**ఉప్పల్, సెప్టెంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం బండి పేరిణి కుమార్ శిష్య బృందం చే ఆంధ్రనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ప్రార్థన గీతం, కుంభ హారతి,పుష్పాంజలి, అలరిపు, వినాయక కౌతం, శివ కైవారం, మూషిక వాహన, సంధ్య సమయము, దశావతరం, నవపారిజాతము అంశాలను కళాకారులూ భావన, భవాని, భవ్య ఉజ్వల,మోక్షసారి, ప్రగతి,కేతన, బిందుప్రియ,సునీత, శ్రీజ, ధరణి, మాన్యశ్రీ,ప్రణీత, అవని, నిహారిక, హరిప్రియ, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్





**ఉప్పల్, సెప్టెంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మీర్పేట్ హెచ్బీ కాలనీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ సూచించారు. ఆదివారం డివిజన్ పరిధిలోని బీ.కె. నగర్ కాలనీలో సంక్షేమ సంఘ నాయకులతో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంక్రీట్ జంగిల్ గా మారుతున్న నేటి నగరంలో మొక్కలు నాటడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మొక్కలు నాటి భావితరాల వారికి భవిష్యత్తును ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే, బీఆర్ఎస్ నాయకులు చారి, బాలయ్య గౌడ్ కాలనీ నాయకులు పాల్గొన్నారు.

# గోమాతకు అంత్యక్రియలు నిర్వహించిన స్థానికులు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం గొల్లపల్లి మున్ పహాడు గ్రామల ప్రధాన రహదారి పాత బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు మృతి చెందిన ఆవుని రోడ్డుపైన వదిలి వెళ్లారు. ఆదివారం అటుగా వెళుతున్న స్థానిక రైతులు గమనించిన దూదిమెట్ల సోమలింగం యాదవ్,

వేల్పుల కృష్ణ యాదవ్ ,వేల్పుల అశోకు యాదవ్ దయ్యాల వెంకన్న ముదిరాజ్ ,స్థానిక జెసిబి యజమాని మహమ్మద్ మునీర్ పలువురు కలిసి మానవత్వం చాటుకొని గోమాత కు అంత్య క్రియలు నిర్వహించారు, గ్రామ ప్రజలు వారికి ధన్యవాదాలు తెలిపారు.

# హెూలీ ఫైర్ మినిస్ట్రీ చర్చిలో ప్రశాంతికి శాలువాతో సన్మానం చేసిన ఏసుక్రీస్తు సంఘ సభ్యులు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన ప్రశాంతి గత పది సంవత్సరాలు హైదరాబాదులో ఉండి. ఆదివారం కడవెండి గ్రామానికి వచ్చినది. హెూలీ ఫైర్ మినిస్ట్రీ చర్చికి ఏసుక్రీస్తు సంఘ సభ్యులు తీసుకువచ్చి ఆమెకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూ, 10 సంవత్సరాల తర్వాత కడవెండి గ్రామానికి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు, హెూలీ ఫైర్ మినిస్ట్రీ చర్చిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు, ఏసుక్రీస్తు సంఘ సభ్యులు ప్రేమానురాగాలు చూపించినందుకు ధన్యవాదాలు తెలిపారు, ఏసుక్రీస్తు సంఘ సభ్యులు,పుష్పలత, సంధ్యా, రేణుక,లక్ష్మి, శాంతమ్మ, వజ్రమ్మ, ఉపేంద్ర, రాములమ్మ, ప్రియాంక, తదితరులు, కార్యక్రమంలో, పాల్గొన్నారు,

# ఉప్పల్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఓబిసి మోర్చా ఉప్పల్ కన్వీనర్ గా రావుల బాలకృష్ణ గౌడ్ నియామకం



**ఉప్పల్ సెప్టెంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఓబిసి మోర్చా కన్వీనర్ గా రావుల బాలకృష్ణ గౌడ్ ను నియమిస్తూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు జేవియన్ మంగేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. రావుల బాలకృష్ణ గౌడ్ రెండోసారి ఓబీసీ మోర్చా కన్వీనర్ గా నియామకం జరిగింది. కన్వీనర్ గా నియమితులైన రావుల బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఓబీసీలను ఐక్యం చేస్తూ ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ ప్రతిష్ట కోసం పాటుపడతానని పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి మరోసారి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని 10 డివిజన్లోని ఓబీసీ నేతలను ఐక్యం చేసి అవసరమైన కార్యక్రమాలను చేపడతానని వెల్లడించారు

# ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన సైనిక శక్తి ఎవరిదో తెలుసా?

రష్యాపై డ్రోన్ దాడి జరిగిందని పోలాండ్ ఆరోపణలు.. ఖతార్‌పై ఇజ్రాయెల్ ఇటీవల వైమానిక దాడి చేసినట్లు అరబ్.. యూరప్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఉద్రిక్తతల మధ్య, గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్ 140 దేశాల సైన్యాల ర్యాంకింగ్‌ను విడుదల చేసింది. ప్రపంచంలో అతిపెద్ద సైనిక శక్తి ఎవరు అని ర్యాంకింగ్ జాబితా వెలువడింది. గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్‌లో అమెరికా ఆధిపత్యం 2025లో కూడా కొనసాగుతోంది. భారతదేశం టాప్-5లోకి చేరింది. ఇక దాయాది పాకిస్తాన్ టాప్-10 వెలుపల కనిపించింది.

ఈ సూచికలో అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద సైనిక శక్తిగా అవతరించింది. అమెరికా ప్రపంచంలోనే రక్షణ కోసం అత్యధికంగా ఖర్చు చేస్తుంది. అమెరికా ఆధునిక ఆయుధాలను భారీగా నిల్వ చేసుకుంటోంది. నాటో దేశాలు, అరబ్ దేశాలు సహా ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో ఉన్న యుఎస్ ఆర్మీ సైనిక స్థావరాలు కూడా తన బలాన్ని చూపిస్తున్నాయి. అమెరికాలో కూడా అణ్వాయుధాల భారీ నిల్వ ఉంది.

గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్ (%+ఖీ%) లో రష్యా.. అమెరికా తర్వాత స్థానంలో కొనసాగుతోంది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద సైనిక శక్తిగా రష్యా నిలిచింది. దీని తరువాత, చైనా ప్రపంచంలో మూడవ అతిపెద్ద సైనిక శక్తి, ఆసియాలో అతిపెద్దదిగా అవతరించింది. భారతదేశం.. చైనా తర్వాత స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో భారతదేశం నాల్గవ స్థానంలో సంపాదించుకుంది. దక్షిణ కొరియా ఐదవ స్థానంలో కొనసాగుతోంది. టాప్-10 దేశాల గురించి మాట్లాడుకుంటే, %ఖఖ% ఆరో స్థానంలో, ఫ్రాన్స్ ఏడో స్థానంలో, జపాన్ ఎనిమిదో స్థానంలో, టర్కీ తొమ్మిదో స్థానంలో, ఇటలీ పదవ స్థానంలో ఉన్నాయి. 2024లో తొమ్మిదో స్థానంలో ఉన్న పాకిస్తాన్ 2025లో 12వ స్థానానికి దిగజారింది. ఇటీవలి నెలల్లో నిత్యం చర్చలో ఉన్న ఇరాన్, ఇండెక్స్‌లో 16వ స్థానంలో నిలిచింది. ఇజ్రాయెల్ 15వ స్థానంలో కొనసాగుతోంది.



# మల్లాపూర్ మెయిన్ రోడ్ నుండి అన్నపూర్ణ ఈస్ట్ కాలనీ కి త్వరలో అప్రోచ్ రోడ్డు : నెమలి అనిల్ కుమార్





మల్లాపూర్ డివిజన్ లోని అన్నపూర్ణ ఈస్ట్ కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆదివారం పర్యటించి కాలనీలో జరుగుతున్న బాక్స్ డ్రైయిన్ పనులను పరిశీలించారు,ఈ సందర్భంగా అన్నపూర్ణ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నెమలి అనిల్ ని కలిసి చట్నీ బౌల్ హోటల్ పక్కన మెయిన్ రోడ్ నుండి స్ట్రీట్ నెంబర్-6 మీదుగా తమ కాలనీకి అప్రోచ్ రోడ్డును మంజూరు చేపించాల్సిందిగా కోరడం జరిగింది.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో అతిత్వరలో అప్రోచ్ రోడ్డును అధికారులతో మాట్లాడి మంజూరు చేసేందుకు కృషి చేస్తామని నెమలి అనిల్ కుమార్ బరోసా ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి ,రాష్ట్ర సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి ఎస్ ఎన్.చౌదరి ,అన్నపూర్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కటర్ల శేఖర్ బాబు ,భాను చందర్ రెడ్డి ,ఎండీ.నధీమ్ ,విలయత్ ఖాన్ ,లక్ష్మీపతి ,ప్రదీప్ ,రఘు ,ప్రసాద్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.

**బాపుబాట గాంధేయం జగజ్జయం - ఇంటింటా గాంధీ ప్రతి హృదయంలో శాంతి.**

**గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ - గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ.**

**లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శనకు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు.**







**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మహాత్మా గాంధీ జీవితం, సిద్ధాంతాలు, మార్గదర్శనాన్ని ప్రస్తుత తరానికి పరిచయం చేసేందుకు చేపట్టిన "లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన"కు సంబంధించిన పోస్టర్‌ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజ మరియు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్.

ఈ సందర్భంగా గ్లోబల్ గాంధీ ఫెడరేషన్ నుండి వచ్చిన నిర్వాహకులు, అక్టోబర్ 10, 11, 12, 13 తేదీలలో హైదరాబాద్ ఎల్.బి స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు, స్వదేశీ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఎమ్మెల్యే నాగరాజు ని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-.

మహాత్ముడు చూపిన శాంతి, అహింస, స్వదేశీ మార్గాలు ఈరోజు సమాజానికి ఎంతో అవసరం. గాంధీ సిద్ధాంతాలను యువతకు చేరవేయడానికి ఇలాంటి కార్యక్రమాలు బహుళంగా నిర్వహించాలి. లక్ష గాంధీజీల విగ్రహాల ప్రదర్శన అనేది ఒక సాంస్కృతిక, సమాజ మార్పు కాంక్షతో కూడిన విప్లవాత్మక ఆలోచన గాంధీజీ బాపూ చూపిన మార్గంలో శాంతి, అహింస మార్గంలో ప్రజలందరూ నడుచుకోవాలని కోరుతూ అక్టోబర్ 10, 11, 12, 13 తేదీలలో హైదరాబాద్ ఎల్.బి స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాల్లో 71 శాతం ఇవ్వాల్సిందే

## కృష్ణా ప్రాజెక్టులనుబీఆర్ఎస్ పూర్తి చేయలేదు నీళ్లను సంపూర్ణంగా వాడుకోలేకపోవడానికి కారణం ఇదేనీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్



హైదరాబాద్, సెప్టెంబరు 14 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయించారని, అందులో 65 శాతం డిపెండబులిటీతో 71 శాతం వాటాను తెలంగాణకు కేటాయించేలా ట్రైబ్యునల్‌లో పట్టుబడతామని నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా ట్రైబ్యునల్‌లో తెలంగాణ వాదనలపై శనివారం ఆయన జలసౌధలో సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్, న్యాయ నిపుణులు, నీటిపారుదల రంగ నిపుణులతో సమావేశమయ్యారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను కాపాడుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇదే అంశంపై ఒత్తిడి తెచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుని ఢిల్లీకి చేరుకుని సమీక్షిస్తారని వెల్లడించారు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్లుగా నీటి కేటాయింపులు ఉండాలని, అందుకనుగుణంగా తాజా సమాచారాన్ని ట్రైబ్యునల్‌కు సమర్పించామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ అవకాశాన్ని జారవిడుచుకోబోమని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు, జాతీయ హరిత ట్రైబ్యునల్, నదీ యాజమాన్యాల బోర్డుల ఎదుట తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ అడ్డుపడుతుండడంతో నిర్మాణాల్లో కొంత ఆలస్యం జరుగుతోందని, నిర్మాణాలపై తెలంగాణకు ఉన్న హక్కులను కూడా ట్రైబ్యునల్ ఎదుట జరిగే వాదనల్లో వినిపిస్తామని వివరించారు. తెలంగాణ ప్రాంతంలో ఇప్పటి వరకు ప్రాజెక్టులు పూర్తి చేయలేదని, దాంతో, కృష్ణా నీటిని సంపూర్ణంగా వినియోగించుకోలేకపోయిందని, దీనికి ప్రధాన కారణం బీఆర్ఎస్ పాలకులేనని ఆక్షేపించారు. గత పాలకుల ఉదాసీనత వల్లే ఏపీ ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలించుకునిపోయి.. ప్రయోజనం పొందిందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుక్షణం నుంచే న్యాయంగా తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై గట్టిపట్టు పడుతున్నామన్నారు.

# రేవంత్ రెడ్డి అసమర్థ పాలన కారణంగానే తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి యూరియా కొరత



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ లో ఏర్పడినటువంటి యూరియా కొరత తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకుల వల్లనే అని తొర్రూర్ అర్బన్ బిజెపి మండల అధ్యక్షుడు పైండ్లరాజేష్ అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం యూరియా పంపించట్లేదని కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారు గౌరవనీయులు దేశ ప్రధాని నరేంద్ర మోదీ మన రాష్ట్రానికి ఎంతైతే యూరియా అవసరమున్నదో ఆ యూరియా మొత్తాన్ని పంపించడం జరిగింది కానీ కాంగ్రెస్ నాయకులు ఆ యూరియా ని బ్లాక్ మార్కెట్ కు అమ్ముకోవడం జరిగింది మరీ ముఖ్యంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అండదండలతో మండల స్థాయి నాయకులందరూ ఆగ్రోస్ కేంద్రాలను నిర్వహించే వారిని బెదిరించి అవసరానికి మించి తీసుకెళ్లడం జరుగుతుంది మన రాష్ట్రంలో కట్టబడిన రైతు వేదికలు గాని మనకు వచ్చే ఎరువుల మీద సబ్సిడీ గానీ మొత్తం కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఇవ్వడం జరుగుతుందని నరేంద్ర మోడీ రైతుల పక్షపాతి అని రైతుల జీవితాల్లో వెలుగు నింపడానికే అనేక స్కీమ్స్ ని పెట్టడం జరిగిందని కొనియాడారు

# నల్గొండలో బజాజ్ షోరూం ప్రారంభం - కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నమస్తే హైదరాబాద్** నల్గొండ పట్టణంలో హైదరాబాద్ రోడ్డులో గల ఎల్వి పెట్రోల్ బంక్ ఎదురుగా శనివారం బజాజ్ షోరూం ను కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్లు మరియు భవనాల శాఖ మాత్యులు ప్రారంభించి మాట్లాడారు ఎలక్ట్రానిక్ పరికరాలు టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఇతరత్రా పరికరాలు నాణ్యమైన చౌక ధరలకు లభించును అని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో షోరూం యజమాని సోమిరెడ్డి, బజాజ్ యజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కారు బ్రేక్ డౌన్.. ఈ లోపే పోలీసుల ఎంట్రీ.. స్మగ్లర్స్ ఏం చేశారంటే?

చిత్తూరు జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్లు అడ్డంగా బుక్కయ్యారు. 20 ఎర్రచందనం దుంగలను అక్రమంగా తరలిస్తూ పుంగనూరు పోలీసులకు దొరికిపోయారు. నిందితుల నుంచి రూ.33లక్షల విలువైన ఎర్రచందనం సహా ఒక కారును స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. నిందితుల్లో ఒకరు పట్టుపడగా మరో ముగ్గురు పారిపోయారు. వివరాల్లోకి వెళ్తే.. రాజంపేట నుంచి పుంగనూరు మీదుగా కర్ణాటకకు అక్రమంగా ఎర్ర చందనం తరలిస్తున్న స్మగ్లర్ల కారు అర్ధరాత్రి సమయంలో పుంగనూరు మండలం సుగాలిమిట్ట వద్ద వారి వాహనం బ్రేక్‌డౌన్ అయింది. ఇక రాత్రి కావడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్మగ్లర్లు మెయిన్ రోడ్ పక్కన కారును పార్క్ చేద్దామనుకున్నారు. దగ్గర్లోనే నేతి గుట్లపల్లి వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న రోడ్డులోకి కారును దారి మళ్లించారు. ఎత్తయిన ప్రాంతం నుంచి కారును తోసిన దొంగలు దాదాపు 2 రోడ్లు రెండు కిలోమీటర్ల దాకా కారును తీసుకెళ్లి అక్కడ నిలిపివేశారు.

కారులో ఉన్న ఎర్రచందనం దొంగలను ఎవరికి కనిపించకుండా దగ్గరలోని ముళ్ళపొదల్లో దాచారు. నలుగురు స్మగ్లర్లలో ముగ్గురు కారు వద్దే ఉండి, ఒక వ్యక్తి మెకానిక్‌ను తీసుకువచ్చేందుకు పుంగనూరుకు వెళ్లాడు. మెకానిక్ దొరకకపోవడంతో మార్నింగ్ వరకు అతను అక్కడే ఉండిపోయాడు. అయితే ఉదయం కావడంతో అటుగా వెళుతున్న స్థానికులు కారు వద్ద ఉన్న ముగ్గురు స్మగ్లర్లను చూశారు. వారు స్థానికులుగా కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి స్మగ్లర్లు పారిపోయే ప్రయత్నం చేశారు. వాళ్లను వెంబడించిన పోలీసులు ముగ్గురిలో ఒక స్మగ్లర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

మెకానిక్ కోసం వెళ్లిన స్మగ్లర్ తిరిగి కారు వద్దకు రాకపోగా, పరారైన ఇద్దరు స్మగ్లర్లు తప్పించుకున్నారు. మొత్తం నలుగురిలో ఒకర్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. పట్టుబడిన స్మగ్లర్ తమిళనాడులోని హొసూర్ ప్రాంతానికి చెందిన సర్దార్ బాషగా గుర్తించారు. వారు తెచ్చిన వాహనంతో పాటు అందులో ఉన్న రూ.33లక్షల విలువైన 20 ఎర్రచందనం దుంగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఎర్రచెందనం మొత్తం ఏ గ్రేడ్ రకం ఎర్రచందనంగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు పరారైన వారి వివరాలను సేకరించి పట్టుకునేందుకు ప్రత్యేక టీములుగా ఏర్పడి గాలిస్తున్నారు.



## సెప్టెంబర్ 13 న జరగనున్న జాతీయ లోక్- అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.

**రాజీ మార్గమే.. రాజ మార్గం! రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు.**

**జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**



నమస్తే హైదరాబాద్ రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చు క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవడానికి రాజీమార్గమే.. రాజమార్గం! కావున సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తెలిపారు.

సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్- అదాలత్ ను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు, పట్టింపులకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని, జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడుటకు జాతీయ లోక్ - అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాద్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలన్నారు. జాతీయ లోక్-అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని తెలిపారు.

## అటు గుంటూరు.. ఇటు హైదరాబాద్.




గుంటూరు మునిగింది. హైదరాబాద్ తడిసి ముద్దైంది. రెండు రాష్ట్రాల్లోనూ అక్కడక్కడా భారీవర్షాలు ముంచెత్తాయి. ముఖ్యంగా గుంటూరైతే ఎడతెరపిలేకుండా కురిసిన వర్షానికి కాలనీలు కాలనీలు నీటమునిగాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన లో ప్రెషర్ వ్యవస్థ ప్రభావంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కుండపోత వానలు కురిశాయి. జిల్లా వ్యాప్తంగా 50 నుంచి 80 మిమీ వర్షపాతం నమోదైంది, దీంతో పలు కాలనీలు, ప్రధాన రహదారులు నీటమునిగాయి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు రావడంతో ఇళ్లలోకి నీరు చేరింది.

ముఖ్యంగా బ్రాడీపేట, ఏటి అగ్రహారం ప్రాంతాల్లో 50 మిమీ వర్షం కురిసింది. గాలికి చెట్లు, బోర్డులు కూలిపోయాయి. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే రిలీఫ్ చర్యలు చేపట్టినా, డ్రైనేజ్ సిస్టమ్ లోపాల వల్ల నగరం నీటముంచింది. ప్రజలు రోడ్ల మీద నడవలేక, వాహనాలు ఆగిపోయాయి. విద్యుత్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. %+వీజ% రిపోర్టు ప్రకారం, కంకరకుంట అండర్‌పాస్‌లో వర్షం కురిసి, నీరు నిండిపోయింది. మొత్తం 10కి పైగా కాలనీలు నీట మునిగాయి. రోడ్లపైకి 2నుంచి 3 అడుగుల మేర నీరు చేరింది. నల్లచెరువు ప్రాంతంలో చెట్లు పడిపోవడంతో 5 మందికి గాయాలయ్యాయి.

ఇటు సాయంత్రం హైదరాబాద్‌లోనూ భారీ వర్షం కురిసింది. %+ఎవీజ% పరిధిలో మొత్తం 20 నుంచి 40 మిమీ వర్షపాతం నమోదైంది, ముఖ్యంగా జూబ్లీహిల్స్, మాదాపూర్, రాజేంద్రనగర్, సికింద్రాబాద్, అమీర్‌పేట్‌లో 30 నుంచి 35 మిమీ వర్షం కురిసింది. సాయంత్రం కావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.కొన్ని ప్రాంతాల్లో %×వీణ% ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు.





**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ జిల్లా హసన్పర్తి మండలం పరిధిలోని మడిపల్లి గ్రామానికి చెందిన పాటి ఆరిఫ్ గౌడ్ తండ్రి పాటి మొగిలి గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.

అనంతరం అదే గ్రామానికి చెందిన గనబోయిన ఎల్లయ్య ఇటివల పాముకాటు గురై




మృతి చెందగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

తదనతరం జయగిరి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ కొత్తకొండ సుభాష్ గౌడ్ తల్లి ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అదే గ్రామానికి చెందిన సఫాయి కార్మికుడు రేణుకుంట్ల ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ పల్లె దయాకర్ మాజీ సర్పంచ్ చిర్ర సుమలత - విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మాచర్ల మహేందర్, రామంచ ప్రభాకర్, మండల, గ్రామ స్థాయి నాయకులు తోకల లక్ష్మారెడ్డి, మేడిపల్లి మదన్ గౌడ్, బండ రత్నాకర్ రెడ్డి, పేసరు శ్రీనివాస్ రెడ్డి, వట్టి శ్రీనివాస్ రెడ్డి, చిలువేరు రమేష్, గొర్రె కిరణ్, కేతపాక భగత్, రామంచ ఐలయ్య, అశోక్, సౌరం చరణ్, క్రాంతి, గణేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిగా నరేంద్ర మోదీ ఎలా ఉండే వారో తెలుసా.. గుర్తు చేసుకున్న ఉపాధ్యాయులు..!

తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను విద్యార్థులు గుర్తు చేసుకోవడం, వారిని గౌరవించడం సాధారణం. కాని విద్యార్థుల గొప్పతనాన్ని గురువులు కొనియాడటం ఒకింత అరుదనే చెప్పాలి. పూవు పుట్టగానే పరమళిస్తుందనే విషయాన్ని ముందుగా గుర్తించగలిగేది ఉపాధ్యాయులే. అలాంటి విద్యార్థికి పాఠాలు చెప్పిన గురువులు ఆ మధుర స్మృతులను ఎప్పటికీ మర్చిపోరు. ఏళ్లు గడిచినా ఆ విద్యార్థి వారి జ్ఞాపకాల దొంతరలో పదిలంగానే ఉంటారు. విశ్వగురువుగా ఖ్యాతి ఆర్జిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఒకనాడు విద్యార్థే. చిన్నతనంలోనే ఆయనకు సునిశిత పరిశీలన, క్రమశిక్షణ, విషయ అవగాహన, దేశభక్తి అలవడ్డాయి. నేర్చుకోవాలనే తపన, ప్రతీది తెలుసుకోవాలనే జిజ్ఞాస బాల్యం నుంచే ఆయనలో ఉంది.

గుజరాత్ వాద్‌నగర్‌లో ప్రధాని మోదీ చదువుకున్న స్కూల్ ఉపాధ్యాయులు నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. క్రమశిక్షణ, తెలివితేటలు, అవగాహన కలిగిన విద్యార్థిగా చిన్నతనంలోనే మిగిలిన విద్యార్థులకు భిన్నంగా మోదీ ఉండేవారని తెలిపారు. క్లాస్ రూమ్‌లో లో-ప్రొఫైల్ విద్యార్థిగా ఉన్నా ఒక్కసారి మోదీని చూసిన తర్వాత ఏ టీచర్ కూడా ఆయనను విస్మరించే వారు కాదని నాటి రోజులు గుర్తు చేసుకున్నారు. పూవు పుట్టగానే పరమళిస్తుందన్నట్టుగా నాటి విద్యార్థి నేడు విశ్వగురువుగా రూపాంతరం చెందుతున్న తీరు ప్రశంసనీయమని కొనియాడుతున్నారు. తమ గురుశిష్య బంధం స్మృతిపథం నుంచి చెరగదని అంటున్నారు. నాడు అనుసరించిన క్రమక్షణ, నాటి అవగాహన, చురుకుదనం, తర్వాత కాలంలో మోదీ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాయన్నది నాడు ఆయనకు విద్యాబోధన అందించిన టీచర్లు అంటున్నారు.

దేశానికి సేవ చేసేందుకు మోదీ సైనిక్ స్కూల్‌లో చేరాలనుకున్నారు. అదంతా ఇంగ్లిష్‌లో ఉండేది. అర్థం కాకపోవడంతో వెంటనే నా దగ్గరకు వచ్చారు. వాళ్లింటి నుంచి మా ఇల్లు రెండు నిమిషాల దూరమే. పెద్ద భవనంలో మా ఇల్లు ఉండేది. నేను చెప్పేది చక్కగా అర్థం చేసుకున్నాడు. ప్రిన్సిపల్‌ను కలుస్తున్నాననే భయం ఉండేది కాదు. ఎక్స్‌ట్రా కరికులర్ యాక్టివిటీస్‌లో చాలా చురుగ్గా పాల్గొనేవారు. డ్రామా, గేమ్స్, డిబేట్‌లో పాల్గొనేవారు.

స్కూల్ విద్యార్థిగా మోదీ అనవసరమైన విషయాలు మాట్లాడేవారు కాదని, ఏదైనా అడిగితే క్లుప్తంగా, స్పష్టంగా జవాబు ఉండేదన్న విషయం నేటికి ఆయనకు పాఠాలు చెప్పిన గురువులకు గుర్తుంది. ప్రధాని మోదీ చేపట్టిన స్వచ్ఛ భారత్‌కు ప్రేరణ చిన్ననాడే ఉండేదని విషయం గురువులు చెప్తే అర్థమవుతోంది. స్కూల్‌కు శుభ్రమైన, యూనిఫామ్‌లో వచ్చేవారనే విషయం వారికి ఇప్పటికీ గుర్తుంది. మట్టి రోడ్డులో వచ్చేటప్పుడు షూస్‌కు దుమ్మంటుకుంటుంది కాబట్టి వాటిని తుడిచేందుకు వెంట ఎప్పుడు ఒక వస్త్రం తెచ్చుకునేవారన్ని విషయం ఇప్పటికీ ప్రిన్సిపల్ జ్ఞాపకాల పొరల్లో పదిలంగా ఉంది.

బాల్యంలోనే నరేంద్ర మోదీలో తాము గొప్ప నాయకత్వ లక్షణాలు చూశామని నాటి ఉపాధ్యాయులు చెప్తున్నారు. %చీజజ% కేడెట్‌గా క్రమశిక్షణకు మారుపేరుగా నరేంద్ర మోదీ నిలిచారని అంటున్నారు. ఆ రోజుల్లో %చీజజ%, ఉదయం పరేడ్ కోసం పొడవుగా, బలంగా ఉంటే విద్యార్థులను ఎంచుకునేవారట. మోదీ ఎత్తు తక్కువున్నా క్రమశిక్షణ కలిగిన వాడు కావడంతో తాను కేడెట్‌గా ఎంపిక చేశానని నాటి స్కూల్ టీచర్ గోవర్ధన్ భాయ్ పటేల్ తన జ్ఞాపకాల తుట్టెను కదిపారు. పరేడ్ నరేంద్ర మోదీ కంఠం కంచు కంఠంగా మైదానమంతా ప్రతిధ్వనించేది గుర్తు చేసుకున్నారు. నరేంద్ర



మోదీ స్వరం వినేందుకు రోడ్డుపై వెళ్లేవాళ్లు కూడా ఆగిపోయేవారని గోవర్ధన్‌భాయ్ పటేల్ తెలిపారు.స్కూల్ విద్యార్థిగా దేశభక్తిని నరేంద్ర మోదీ పుణికి పుచ్చుకున్నారని వాద్‌నగర్ %దీచీ% హైస్కూల్‌లో మోదీకి విద్యాబుద్ధులు నేర్పించిన సోమ్‌భాయ్ పటేల్ గుర్తు చేసుకున్నారు. ఉన్నత పదవిలోకి చేరిన తర్వాత చాలా మంది తమ గురువులను గుర్తుంచుకోరు. కాని నరేంద్ర మోదీ అలాంటి వారు కాదని ఆయన తెలిపారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ ఉన్నప్పుడు 2005లో స్కూల్ టీచర్లు అందరిని సన్మానించి అపూర్వ ఆదరణ చూపారని తెలిపారు. 2005లో నరేంద్ర మోదీ మా స్కూల్‌లోని టీచర్లు అందరి కోసం అహ్మదాబాద్‌లో కొత్త కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురువులకు వందనం చేశారు. వారి ఆశీర్వాదం తీసుకున్నారు. 27 మంది టీచర్లను పిలిచారు. ప్రతీ టీచర్ దగ్గరకు వెళ్లి వారి పేరు గుర్తు చేసుకొని ప్రణామం చేశారు. నాటి విషయాలు గుర్తు చేసి అందర్ని సన్మానించారు.

విద్యార్థిగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నరేంద్ర మోదీ ఉత్సాహం చూపేవారని %దీచీ% హైస్కూల్‌లో గుజరాతీ, సంస్కృతం నేర్పించిన ఆయన క్లాస్ టీచర్ ప్రహ్లాద్ భాయ్ పటేల్ గుర్తు చేసుకున్నారు. స్కూల్ వార్షిక వేడుకల్లో నిర్వహించే ప్రతీ కార్యక్రమంలో పాల్గొనేందుకు నరేంద్ర మోదీ ఉవ్విళ్లూరే వారని తెలిపారు. ఒక విద్యార్థి ఇంతగా ఉత్సాహం చూపడమన్నది అసాధ్యంగా తోచేది. భాషపై పట్టు ముఖ్యంగా గుజరాతీపై బాగా ఉండేది. హిందీలోనూ ప్రావీణ్యం ఉండేది. గుజరాత్ స్కూళ్లలో వార్షిక కార్యక్రమాలు జరిగేవి. మా స్కూల్‌లో కూడా బాగా జరిగేవి. అందులో డ్రామాలు, గార్బా, ఏకపాత్రాభినయాలు ఉండేవి. తన పేరు వక్తృత్వం, ఏకప్రాతాభినయాల్లో ఉండాలని కోరుకునేవాడు. మీరు ఏ పాత్ర ఇచ్చినా నేను చేస్తాను అని చెప్పేవాడని ఉపాధ్యాయులు గుర్తు చేసుకున్నారు.

చిన్నప్పుడు చదువు, సాంస్కృతిక కార్యక్రమాలపై చూపిన ఆసక్తి, శ్రద్ధ, ఏకాగ్రత, కాలక్రమంలో మోదీలో మరింతగా విస్తరించాయనే చెప్పాలి. అందుకే ఉపాధ్యాయులను ప్రధాని మోదీ జాతి నిర్మాతలుగా అభివర్ణిస్తారు. టీచర్లు వర్తమానాన్నే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శకులుగా కొనియాడుతున్నారు. గురువంటే కేవలం చదువందించే వ్యక్తి కాదు, వారు జీవితానికి మార్గదర్శకులని ప్రధాని మోదీ నమ్ముతారు. గురుశిష్యపరంపరకు దేశం సదా స్మరిస్తుందని ప్రధాని మోదీ అంటారు.

## కడప /అన్నమయ్య ఉమ్మడి జిల్లాలో వైభవంగా స్టేట్ ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సేవ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 13 : ప్రభాతవార్త : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టు సంక్షేమ సేవా సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కడప/ అన్నమయ్య ఉమ్మడి జిల్లాలో పలువురు జర్నలిస్టుతో కలిసి ఆదివారం బద్వేల్ పట్టణంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో రాష్ట్ర కన్వీనర్ రవికుమార్ మరియు కోకన్వీనర్ల ఆదేశాల మేరకు బద్వేల్ పట్టణంలో వైభవంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాలలోని పలువురు జర్నలిస్టులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు,ముందుగా ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, పత్తి హేమలత, పుష్పలత, వల్లంకొండు ధనలక్ష్మి, అక్కిసెట్టి జ్యోతిర్మయి, కొండపల్లి సుగుణ, లక్ష్మీకాంతమ్మ సముద్రాల పద్మావతి ల ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టుల తో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం అమ్మవారి ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో హాజరైన పలువురు మహిళలకు శాలువాతో సత్కరించడం జరిగింది, అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మాజీ అధ్యక్షులు కె.వి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి వెంకట సాయి కృష్ణ, ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, సీనియర్ న్యాయవాది పి,వి,ఎన్ ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనుమరుల పూటీ ప్రసాద్, శ్రీ రాచపూడి నాగభూషణం కళ్యాణ మండపం అధినేత డాక్టర్ రచపూడి దిలీప్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పెసల నాగరాజ ఫౌండేషన్ నిర్వాహకులు పెసల నాగరాజు, వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమల శెట్టి సిద్దయ్య, చాటుకొండు వెంకటసుబ్బయ్య తో పాటు పలువురు పాల్గొన్న వారికి సాధర్వంగా ఆహ్వానం పలికి శాలువా తో పలువురిని జర్నలిస్టులు వారిని సత్కరించారు, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి జర్నలిస్టులను వారి సేవలను అభినందిస్తూ పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు శాలువాతో సత్కరించడం జరిగింది, అలాగే ఉమ్మడి జిల్లాలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హాజరైన పలువురికి శివా టెక్స్ టైల్స్ యజమాని తులసి వెంకట శివ నారాయణ, పావని టెక్స్ టైల్స్ యజమాని కోట మధుసూదన్ సహకారంతో పలువురికి పట్టు పంచ, పట్టు టవలను పలువురికి అందజేశారు, జర్నలిస్ట్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూ స్టేట్ ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సేవా సంఘం అనే కమిటీని కన్వీనర్ రవికుమార్, మరియు కో కన్వీనర్స్ ఒక నామకరణం చేయడం ఎంతో సంతోషకరమన్నారు, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వారిదలా పని చేసే జర్నలిస్టులు సేవలు మరువ లేనివన్నారు, ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి మండలం, ప్రతి నియోజకవర్గ స్థాయిలో ఆర్యవైశ్య జర్నలిస్టులను గుర్తించి ఒక వేదిక పైకి ఆహ్వానం పలికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం అనేది చాలా గొప్ప సంకల్పమని పలువురు వక్తలు కన్వీనర్ కోకన్వీనర్లకు వారు అభినందనలు తెలిపారు, కడప అన్నమయ్య జిల్లాలలో పనిచేసే జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చిన తాము ఎల్లవేళలా వారికి చేయూతనిచ్చే విధంగా అందుబాటులో ఉంటామన్నారు,సమిష్టి కృషి తో మరికొందరు కూడా ఆర్యవైశ్యులు జర్నలిస్టులుగా ముందుకు వచ్చి మనలో మనకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేయాలన్నారు,అమ్మవారి ఆశీస్సులతో మీ సంఘం దిన దిన అభివృద్ధి చెందాలని పలువురు ఆశీర్వదించారు, అనంతరం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఇంచార్జ్ వల్లంకొండు వెంకటరమణ, చలపాటి రవికుమార్ తోపాటు పలువురు మాట్లాడుతూ కలం కౌంటర్ అధినేత రవికుమార్ గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రతి మండల స్థాయిలో ఉన్నటువంటి ఆర్యవైశ్య జర్నలిస్టులను గుర్తించి ఒక గ్రూపులోకి చేర్చి ఒక వేదిక పైన కలవాలని దృఢ సంకల్పంతో గత నెల 31వ తారీఖున పెనుగొండలోని అమ్మవారి పాదాల చెంత ఆర్యవైశ్య మీడియా సోదరుల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం అక్కడ స్టేట్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం అని నామకరణం చేసి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నియోజకవర్గాలు ఆవిర్భావ దినోత్సవం వేడుకలను అంగరంగ వైభవ నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు, రాష్ట్ర కన్వీనర్ రవికుమార్, కో కన్వీనర్ దేవతి

7లో

# నేరేడుచర్ల ఎస్సీ బాలుర హాస్టల్ నందు తల్లిదండ్రుల సమీక్ష సమావేశం



**నమస్తే హైదరాబాద్ :** నేరేడుచర్ల ఎస్సీ బాలుర హాస్టల్ నందు తల్లిదండ్రుల సమీక్ష సమావేశం బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి డి. దేవదాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆలోచనలో మార్పు రావాలని, ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యంతో చదవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని కోరారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ పిల్లలను చెడు వ్యసనాలకు దూరంగా ఉండేటట్లు చూడాలని పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించాలని పిల్లల పట్ల బాధ్యత రహితంగా ఉండకూడదని ఎల్లప్పుడూ వాళ్ళ ఆలోచన విధానాన్ని తెలుసుకోవాలని ఉపాధ్యాయులను పెద్దలను గౌరవించే విధంగా చూడాలని కోరారు. వసతి గృహ సంక్షేమ అధికారి మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మా వంతు కృషి చేస్తామని మీరు కూడా సహకరించాలని తల్లిదండ్రులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు తమ పాటలతో అందర్నీ అలరించారు. కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది నాగరాణి, అంజయ్య, వెంకటయ్య, అలివేలు, ట్యూటర్ పాశం లూకాస్ పాల్గొన్నారు.

# కోదాడ నుండి తిరుమలగిరి కి పాదయాత్ర.



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ పరిధిలో శ్రీరంగాపురం ఆంజనేయస్వామి దేవస్థాన ప్రాంగణము నుండి జగ్గయ్యపేట మండలం కృష్ణాజిల్లా తిరుమలగిరి శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధికి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు కిట్టు మిత్రమండలి కన్వీనర్ ముశం రవి ఓ ప్రకటనలు తెలిపారు. ఈ నెల 17వ తారీకు ఏకాదశి బుదవారం తెల్లవారుజామున 3: 30 నిమిషాలు పాదయాత్ర బృందం శ్రీరంగాపురం ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి బయలుదేరుతుంది అని తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు ఇట్టి పాదయాత్రలో పాల్గొనవలసిందిగా కోరారు. పాదయాత్రలో అల్పాహారం, మంచినీళ్లు, ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాదయాత్రలో పాల్గొనే భక్తులు పసుపు రంగు దుస్తులు, వారి సౌకర్యార్థం పాద రక్షకులు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలిపారు. మరిన్ని వివరాలకు 98493 54654 సంప్రదించవలసిందిగా కోరారు.

# ప్రతి జర్నలిస్టు ఆరోగ్యంగా ఉండాలి..ఆరోగ్యమే మహాభాగ్యం.

# అంటున్న సుంకిరెడ్డి-ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్..

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

## టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** కల్వకుర్తి నియోజకవర్గంలోని జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం,సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని.శనివారం ఆమనగల్,తలకొండపల్లి,మాడుగుల,కడ్తాల్ మండలాల రిపోర్టర్స్ మిత్రుల కోసం.

ఆమనగల్ ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది.నాలుగు మండలాలకి చెందిన

దాదాపు110 మంది మీడియా మిత్రులకు విజయవంతంగా ఆరోగ్య పరీక్షలు పూర్తి.జర్నలిస్టు మిత్రులు రోజువారీ నిర్విరామ విధుల్లో నిమగ్నమై ఉండటంతో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితులు ఎదురవుతున్నాయి,ఈ నేపథ్యంలో వారికి,వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఈ మొబైల్ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు.

ఈ శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలతో,

డయాగ్నొస్టిక్ టెస్టులు

పూర్తి రక్త చిత్రం. క్రియేటినిన్, టి బిలిరుబిన్, బి బిలిరుబిన్, పరోక్ష, కొలెస్ట్రాల్, కాల్షియం,

మొదలగు టెస్టులు ఉచితంగా నిర్వహించడం జరిగింది,తదుపరి వారి ఆరోగ్య సమస్యలపై వారి రిపోర్ట్ ప్రకారం ప్రత్యేక నిపుణులైన డా.బృందంచే వారికి తగిన సలహాలు,సూచనలతో పాటు వారికి ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా..



సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.

జర్నలిస్టులు ఎల్లప్పుడూ సమాజానికి మేల్కొలిపే దిశలో ముందువరుసలో నిలుస్తారని, ప్రజలకు సమాచారం అందించడంలో వారు ఎదుర్కొనే కష్టాలు,వారి కృషి వలన చాలాసార్లు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం దొరకదు, మన జర్నలిస్టులు మిత్రులు ఆరోగ్యవంతంగా ఉండటం సమాజానికి ఎంతో అవసరం, వారి కోసం వారి కుటుంబ సభ్యులకోసం వారి ఆరోగ్యం,సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా కొనసాగిస్తామని,

రేపు అనగా 14 తారీఖు ఆదివారం నాడు కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో కల్వకుర్తి,వెల్దండ,చారకొండ మండలాల మీడియా మిత్రుల కోసం కూడా ఈ క్యాంప్ నిర్వహిస్తున్నామని అందరూ కూడా ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని" తెలియజేశారు.రిపోర్టర్స్ మాట్లాడుతూ..

"మా వృత్తి కారణంగా మేము తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోలేమని,మాకు మా కుటుంబ సభ్యులకు కూడా ఈ అవకాశాన్ని కల్పించడం చాలా సంతోషకరంగా ఉందనీ,ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరం మా జర్నలిస్ట్ సోదరులకు చాలా ఎంతో సహకరంగా ఉందని,మాకు ఇది చాలా ఉపయోగకరమైన క్యాంప్ అని,మా కోసం ఇంత గొప్ప కార్యక్రమంతో ముందుకు వచ్చి నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో.

వివిధ మండలాల రిపోర్టర్స్ తో పాటు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు

జైపాల్ రెడ్డి,రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,మల్లేష్ నాయక్,గణేష్,కొండల్ యాదవ్,రమేష్ నాయక్, యాదయ్య,శ్రీపతి,శేఖర్,శ్రీను,మహేష్,కళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భారత్-పాక్ మ్యాచ్ గురించి కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై నిరసన -శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు -




గుంటూరులో ఇన్నర్ రింగురోడ్డు కూడలిలో భారత్ – పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ రద్దు చేయాలంటూ నిరసన కార్యక్రమాన్ని శివసేనపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహరావు మరియు కార్యకర్తలతో ధర్నా చేసారు. నిరసన కార్యక్రంలో ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశంతో క్రికెట్ ఆడటం జాతీయ గౌరవానికి విరుద్ధమని ,పహల్గామ్ దాడి అనంతరం జరిగిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా మారాయిని ఈ పరిస్థితుల్లో ఈరోజు దుబాయ్‌లో జరగబోయే భారత్ %-% పాక్ ఆసియా కప్ మ్యాచ్‌ను రద్దు చేయాలని కోరుతూ బాయికాట్ మ్యాచ్ అని ఫ్లక్ కార్డ్స్ తో ర్యాలీగా వచ్చి ధర్నా చేసారు .పహల్గామ్ ఉగ్రదాడి చేసిన పాకిస్తాన్ తో బీసీసీఐ వ్యాపారం చేయాలనుకుంటుంది అని ఇలాంటి నిర్ణయాలతో భారత ప్రతిష్ఠ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చారించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశంతో క్రీడల్లో పాల్గొనడం సైనికుల మనోబలాన్ని దెబ్బతీస్తుందని, వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలను బాధిస్తుందని తెలియజేసారు. జాతీయ ప్రయోజనాల కంటే క్రికెట్‌కి ప్రాధాన్యం ఇవ్వలేమని అభ్యంతరం వ్యక్తం చేశారు.నిరసన ధర్నాలో గుంటూరు జిల్లా అధ్యక్షకులు కందుల శ్రీకాంత్ రెడ్డి సలహాదారులు కొట్నాల శివాజీ యూత్ అధ్యక్షకులు బాజీ హిందూవాదులు,జాతీయ వాదులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం

## ఆదిత్య స్కూల్ సిబ్బంది, విద్యార్థులు.




**నమస్తే హైదరాబాద్ :** స్థానిక కోదాడ పట్టణంలో ఉన్న ఆదిత్య స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా బాలాజీ నగర్ లో ఉన్న అగ్నిమాపక కార్యాలయాన్ని సందర్శించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అగ్నిమాపక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫైర్ సిబ్బంది అధికారులు మాట్లాడుతూ, వరద సమయంలో కానీ ఏదైనా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ సిబ్బందికి ఎలాంటి సమాచారం ఇవ్వాలో విద్యార్థులకు వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అలాగే అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ సిబ్బంది అధికారులు ఎలాంటి సేవలు అందిస్తారో విద్యార్థులకు తెలిపారు. ఈ నేపథ్యంలో ఫైర్ సిబ్బంది అధికారులు చేసే సేవలు అభినందనీయమని వారిని శాలువ కప్పి ఆదిత్య స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ అధికారులు సుబ్బిరామి రెడ్డి, శ్రీనివాస్ రావు, సురేందర్ రెడ్డి, సత్యనారాయణ,మహేష్, ప్రవీణ్,భాస్కర్, మట్టయ్య, రవి. మరియు ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ కొండపల్లి హైందవి మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం



సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం బోత్తలపాలెం గ్రామంలో గురువారం టి బి ముక్తు అభియాన్ (క్షయ వ్యాధి నిర్మూలన కోసం) క్యాంపు నిర్వహించారు, ఇట్టి క్యాంపులో ఆశాలు సర్వే చేసి జ్వరం బరువు తగ్గడం, ఎడతెరిపిలేని దగ్గు,తెమడలో రక్తం కనబడడం, ఆయాసం,ఆకలి లేకపోవడం, ఛాతిలో నొప్పి, రాత్రిపూట చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి తెమడ నమూనాలు సేకరించారు, ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జిఎం నరసయ్య మాట్లాడుతూ తెమడ నమూనాలను డి ఆర్ – టి బి సెంటర్ కు పరీక్ష కోసం పంపించి పాజిటివ్ వచ్చినవారికి ఉచితంగా టీ బి మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరడుచర్ల నుండి అందిస్తామని తెలిపారు, మంచి పౌష్టికాహారం పాలు, గుడ్లు, పండ్లు తీసుకోవడం, పరిశుభ్రత పాటించడం వలన వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబు, ఎం ఎల్ హెచ్ పి పి రమ్య, టి బి సూపర్వైజర్ మమత, ఏఎన్ఎం నాగేంద్రమ్మ, ఆశాలు పి జ్యోతి, నాగసుకన్య, మరియమ్మ ,ఉపేంద్ర ,సునీత,నాగమణి తదితరులు పాల్గొన్నారు

# ఫోటోను త్రీడీగా మార్చుకునేందుకు ప్రయత్నించగా రూ.70వేలు మాయం

## ఈ మధ్య బాగా షోషల్ మీడియా లో ట్రెండ్ అవుతున్న ఫోటో...నానో బనానా....జాగ్రత్త ఏ లింక్స్ పడితే ఆ లింక్స్ ఓపెన్ చేశారో...మీ అకౌంట్ లో డబ్బులు పోతాయ్.... ఫోటో కోసం ఆశపడితే సైబర్ నేరగాడు రూ.70వేలు కొట్టేశాడు



పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు సోషల్ మీడియాలో నానో బనానా ఫొటో ట్రెండ్ పెద్ద ఎత్తున వైరల్ అవుతుండగా, అదే ట్రెండ్‌ను అనుసరించి తన ఫొటోను త్రీడీగా మార్చుకునేందుకు ప్రయత్నించిన ఓ యువకుడు సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయాడు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. సోషల్ మీడియాలో నానో బనానా ఎడిట్ చేసిన ఫొటోలు చూసి, తాను కూడా అలాంటి ఫొటో తీసుకోవాలన్న ఉత్సాహంతో, ఫేస్‌బుక్‌లో వచ్చిన ఒక ఇమేజ్ ఎడిటింగ్ యాప్ లింకును క్లిక్ చేసి తన మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకున్నాడు. ఆ యాప్ ద్వారా తన ఫొటోను త్రీడీ ఫార్మాట్‌లోకి మార్చిన కొద్ది సమయంలోనే అతని బ్యాంకు ఖాతా నుండి రూ.70 వేలు మాయమయ్యాయి. దీంతో అతడు షాకయ్యాడు. ఇది సైబర్ నేరగాళ్లు చేసిన పనిగా గుర్తించిన బాధితుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రాథమిక దర్యాప్తులో ఇది సైబర్ నేరగాళ్ల కుతంత్రంగా పోలీసులు గుర్తించారు. ఇలాంటి ఘటనలు రోజు రోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ విభాగం హెచ్చరికలు జారీ చేస్తోంది. అనుమానాస్పద లింకులు, గుర్తు తెలియని యాప్స్‌ను డౌన్‌లోడ్ చేయొద్దని, సున్నితమైన సమాచారం ఇతరులతో పంచుకోవద్దని అధికారులు సూచిస్తున్నారు.

## వర్ధన్నపేట టౌన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు...

అకాల వర్షాలకు విష జ్వరాలకు గురైతున్న సందర్భంగా ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి.. విధులు నిర్వహించాల్సిన డాక్టర్లు లేకపోవడంపై ఎమ్మెల్యే నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు...









**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట టౌన్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీ హెచ్ సీ) ని ఆకస్మికంగా తనిఖీ చేపట్టి హాస్పిటల్ డాక్టర్లు నర్సులు సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించగా విధులు నిర్వహించాల్సిన డాక్టర్లు చాలా వరకు లేకపోవడంపై వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ లో భాగంగా ఆయన, రోగులకు సరిపడా వైద్యులు అందుబాటులో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్ల కంటే కేవలం ఇద్దరు డాక్టర్లు కనిపించకపోవడంతో, ఆయన జిల్లా ఆరోగ్య శాఖ అధికారులకు ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటనతో ఆసుపత్రి సిబ్బందిలో కలవరం మొదలైంది.... ఈ సందర్భంగా ఆసుపత్రిని మొత్తం కలియ తిరిగి రోగులను స్వయంగా పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలకు విష జ్వరాలకు గురైతున్న సందర్భంగా ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అనంతరం డాక్టర్లను ఆసుపత్రి కి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. లేకుండే ఏమి ఏమి మౌలిక సదుపాయాలు అవసరమో లికిత పూర్వకంగా నా దృష్టికి తీసుకురావాలనీ ఎమ్మెల్యే నాగరాజు సూచించారు.... ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు ఫీడర్ ఛానల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు...







**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట మండల కేంద్రం లోని కోనారెడ్డి చెరువుకు నీటిని అందించే ఫీడర్ ఛానల్ కాలువ పనులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదివారం పరిశీలించారు. గత రెండు రోజుల క్రితం ఆయన స్వయంగా పనులను ప్రారంభించిన విషయం తెలిసిందే. పనులు ఎంతవరకు జరిగాయో తెలుసుకోవడానికి, వాటి పురోగతిని సమీక్షించడానికి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు...

అనంతరం కోణాయిచలం నుంచి కోనారెడ్డి చెరువు వరకు వచ్చే కట్ట దమ్మన్నపేట క్రాస్ వద్ద పరిశీలించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:- కోణాయిచలం నుంచి కోనారెడ్డి చెరువుకు నీరందించడం వల్ల వర్ధన్నపేట పరిసర ప్రాంతాలలోని వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుందని, తద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. పనులను వేగవంతం చేసి, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ఈ పనుల వల్ల స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు.

చెరువు మరమ్మత్తులు, ఫీడర్ ఛానల్ పనుల వల్ల వర్ధన్నపేట ప్రాంతంలో భూగర్భ జలాల మట్టం కూడా పెరుగుతుందని, దీనివల్ల వేసవిలో ఎదురయ్యే తాగునీటి సమస్యలు కూడా కొంతవరకు తగ్గుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.....

## విదేశీ కంపెనీ అయినా, భారతదేశంలో తయారైన ఉత్పత్తులనే కొనండిః ప్రధాని మోదీ




భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈశాన్య రాష్ట్రాల్లో రెండవ రోజు పర్యటిస్తున్నారు. ఆదివారం (సెప్టెంబర్ 14) అస్సాంలో 19,000 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా, ఈ ఏడాది పండుగ సీజన్‌ను స్వదేశీ వస్తువులతో చేసుకోవాలని ప్రధానమంత్రి మోదీ పిలుపునిచ్చారు.

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈశాన్య రాష్ట్రాల్లో రెండవ రోజు పర్యటిస్తున్నారు. ఆదివారం (సెప్టెంబర్ 14) అస్సాంలో 19,000 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా, ఈ ఏడాది పండుగ సీజన్‌ను స్వదేశీ వస్తువులతో చేసుకోవాలని ప్రధానమంత్రి మోదీ పిలుపునిచ్చారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కంపెనీ ఏ దేశానికి చెందినదైనా, ఏ దేశ పేరు అయినా, కానీ, భారతదేశంలో తయారైన వస్తువులను మాత్రమే కొనాలని ప్రధాని అన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భూపేన్ హజారికాను కాంగ్రెస్ అవమానించిందని ప్రధాని అన్నారు. నేను శివ భక్తుడిని, నేను విషం అంతా మింగేస్తానని ప్రధాని అన్నారు. అస్సాం కుమారుడిని కాంగ్రెస్ అవమానించింది. ఇది చాలా బాధాకరం అన్నారు. కాంగ్రెస్ ఎల్లప్పుడూ భారత వ్యతిరేక శక్తులకు అండగా నిలుస్తుందని, చొరబాటుదారులను రక్షించడానికి కృషి చేస్తోందని ఆయన అన్నారు. చొరబాట్లను ఆపడానికి బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు మిషన్ మోడ్‌లో పనిచేస్తోందని ప్రధాని మోదీ అన్నారు.


140 కోట్ల మంది దేశ ప్రజలకు నేను రిమోట్ కంట్రోల్ అని ప్రధాని అన్నారు. ఇది తప్పు, నాకు వేరే రిమోట్ కంట్రోల్ లేదన్నారు. కాంగ్రెస్ పై దాడి చేస్తూ, కాంగ్రెస్ అహంకారంతో నిండి ఉందని అన్నారు. అస్సాం ప్రజలు, దేశ ప్రజలు భూపేన్ దాను అవమానించినందుకు కాంగ్రెస్ కు తగిన సమాధానం చెప్పాలన్నారు. అస్సాం సాంస్కృతిక వారసత్వం పట్ల గౌరవం, అస్సాం వేగవంతమైన అభివృద్ధి డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలతో సాధ్యామన్నారు.

కేంద్ర ప్రభుత్వం, అస్సాం సంయుక్త ప్రయత్నాల కారణంగా, నేడు అస్సాం దేశంలోనే.. ప్రపంచంలో సందడి చేస్తోందని అన్నారు. నేడు భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం. అదే సమయంలో, అస్సాం కూడా వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా మారింది. అస్సాం చాలా వెనుకబడి ఉన్న కాలం ఉ ండేది. కానీ నేడు అస్సాం 13 శాతం వృద్ధి రేటుతో ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి హిమంత, ఆయన బృందం ప్రతి ఎన్నికల్లోనూ భారీ మద్దతును పొందుతోంది. అస్సాంను భారతదేశ అభివృద్ధికి వృద్ధి ఇంజిన్‌గా మార్చాలనే లక్ష్యంతో బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ వేదిక నుండి రూ.6.5 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రకటిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.

దరాంగ్ మెడికల్ కాలేజీ, హైవే-రింగ్ రోడ్ కోసం ప్రధాని అందరికీ అభినందనలు తెలిపారు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సృష్టించడం కోసం మొత్తం దేశం ఐక్యంగా ముందుకు సాగుతోందన్నారు. మన యువ స్నేహితులకు, అభివృద్ధి చెందిన భారతదేశం ఒక కల, సంకల్పం కూడా. ఈ తీర్మానంలో మన ఈశాన్య ప్రాంతం కీలక పాత్ర పోషిస్తుంది. స్వాతంత్ర్యం తర్వాత, పెద్ద నగరాలు, పెద్ద ఆర్థిక వ్యవస్థ పశ్చిమ, దక్షిణ భారతదేశంలో మాత్రమే అభివృద్ధి చెందింది. దీని కారణంగా, తూర్పు భారతదేశంలోని పెద్ద జనాభా వెనుకబడిపోయింది. కానీ ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం ఈ పరిస్థితులను మారుస్తోందన్నారు ప్రధాని మోదీ.

21వ శతాబ్దంలో 25 సంవత్సరాలు గడిచిపోయాయని ప్రధానమంత్రి అన్నారు. ఇప్పుడు 21వ శతాబ్దంలోని తదుపరి భాగం ఈశాన్య ప్రాంతానికే చెందుతుంది. ఇప్పుడు ఈశాన్య ప్రాంత సమయం ఆసన్నమైంది. ఏ ప్రాంతమైనా వేగంగా అభివృద్ధి చెందాలంటే వేగవంతమైన కనెక్టివిటీ చాలా ముఖ్యం. అందుకే ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. ఇది యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 6 దశాబ్దాలుగా ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. కానీ, కాంగ్రెస్ 60-65 సంవత్సరాలలో బ్రహ్మపుత్రపై కేవలం మూడు వంతెనలను మాత్రమే నిర్మించింది. అప్పుడు మీరు మాకు అవకాశం ఇచ్చారు. మా ప్రభుత్వం ఒక దశాబ్దంలో 6 పెద్ద వంతెనలను నిర్మించింది. ఈ రోజు కాదు, 25-50 సంవత్సరాల అవసరాలకు అనుగుణంగా మేము దేశాన్ని సిద్ధం చేస్తున్నాము. ఎందుకంటే 2047లో, స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి, మనం అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సృష్టించాలని ప్రధాని మోదీ అన్నారు.

నవరాత్రి మొదటి రోజున జీఎస్టీ రేట్లు తగ్గుతాయని ప్రధాని మోదీ అన్నారు. ఆరోగ్యం, బీమా, అన్నీ చౌకగా ఉంటాయని జీఎస్టీ నిర్ణయం పండుగలకు మరింత వెలుగునిస్తుందని అన్నారు. పండుగల సీజన్‌లో స్వదేశీ మాత్రమే కొనాలని కూడా ప్రధాని ప్రజలకు చెప్పారు. మీరు ఏది కొంటే అది స్వదేశీ వస్తువు అయి ఉండాలని ప్రధాని మోదీ అన్నారు. మేము మేడ్ ఇన్ ఇండియాను కొనుగోలు చేస్తాము. కంపెనీ ఏ దేశం నుండి అయినా కావచ్చు, పేరు ఏ దేశం నుండి అయినా కావచ్చు. కానీ అది భారతదేశంలోనే తయారు చేయాలి. డబ్బు ప్రపంచంలోని ఏ దేశంలోనైనా ఉండవచ్చు కానీ చెమట నా దేశ యువతది అయి ఉండాలి. మేడ్ ఇన్ ఇండియా ఏది చేసినా అది నా భారతదేశ నేల సువాసనను కలిగి ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.



భగవత్ నారాయణ, భవిరిశెట్టి రామారావు, గోగుల శ్రీనివాసరావు, ఓబుల శెట్టి రాధాకృష్ణ దాస్, చెక్క కేశవ గారి ఆదేశాల మేరకు ఆదివారం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాలైన బద్వేల్ పట్టణంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం కనుల పండగగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా బద్వేల్ జర్నలిస్ట్ సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఆవిర్భావ సంబరాలలో ప్రత్యేక కేక్ కట్ చేసి పలువురికి స్వీట్ తినిపించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురికి ప్రత్యేక విందు నిర్వహించడం జరిగింది. ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో చీదేళ్ల సుబ్బారావు, కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, చెవుల జయప్రసాద్, నేలపాటి లక్ష్మీనారాయణ,తల్లం సుధాకర్, మెంటా వెంకట నాగేంద్ర, ప్రసాద్, కొణిజేటి చంద్రశేఖర్, చిదెల్ల వెంకటసుబ్బయ్య, సతీష్, రామకృష్ణ, మోటపోతుల శివకుమార్, అంబటి వెంకట బాలాజీ బైసాని రామకృష్ణ తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు


# సినిమా



## మిరాయ్ సినిమా దర్శకుడు.. ఇప్పుడు చిరంజీవి సినిమాకు కెమెరామెన్..

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బ్లాక్ బస్టర్ హిట్ టాక్ తో దూసుకుపోతున్న సినిమా మిరాయ్. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై ఊహించని రేంజ్ లో కలెక్షన్ల సునామి సృష్టిస్తుంది. ఇందులో తేజసజ్జా, మంచు మనోజ్, శ్రియా, రితిక నాయక్ ప్రధాన పాత్రలలో నటించారు. గత రెండు రోజులుగా బాక్సాఫీస్ వసూళ్ల ప్రభంజనంతో దూసుకుపోతుంది. దీంతో ఈ సినిమా డైరెక్టర్ గురించి తెలుసుకోవడానికి తెగ ఆసక్తి చూపిస్తున్నారు జనాలు. మిరాయ్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని. అనంతపురానికి చెందిన కార్తీక్ హైదరాబాద్ లో కంప్యూటర్ సైన్స్ లో బీటెక్ పూర్తి చేశారు. కానీ చిన్నప్పటి నుంచి సినిమాపై ఉన్న ఆసక్తితో దర్శకుడు కావాలనుకున్నాడు.దీంతో పుణెలోని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో చేరుకున్నాడు. కానీ అది సాధ్యం కాలేదు. తర్వాత రాజీవ్ మీనన్ మైండ్ స్క్రీన్ ఇన్ స్టిట్యూట్ లో సంవత్సరం చేరి సినిమాటోగ్రఫీ కోర్సు పూర్తి చేశాడు. ఆ తర్వాత హర్షవర్ధన్ రాణే ప్రధాన పాత్రలో ఇన్ఫినిటీ అనే షార్ట్ ఫిల్మ్ తెరకెక్కించారు. 2013 ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాతో సినిమాటోగ్రాఫర్ గా మారారు. తెలుగులో కార్తికేయ, ఎక్స్ ప్రెస్ రాజా, ప్రేమమ్, రాధ, నిన్నుకోరి, రాధ, నిన్ను కోరి, అ, కృష్ణార్జునయుద్ధం, చిత్రలహరి వంటి చిత్రాలకు కెమెరామెన్ పనిచేశారు.అటు దర్శకుడిగా వరుస హిట్స్ అందుకుంటున్నారు. మరోవైపు తెలుగులో పలు చిత్రాలకు కెమెరామెన్ గా పనిచేస్తున్నారు. అయితే మిరాయ్ సినిమా తర్వాత దర్శకుడిగా కాకుండా మరోసారి కెమెరామెన్ గా పనిచేయనున్నారట. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి, బాబీ కాంబోలో రాబోయే సినిమాకు కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రాఫర్ గా పనిచేయనున్నారట. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని బయటపెట్టారు. ఈ సినిమా సినిమాటోగ్రాఫర్ గా కార్తీక్ ను అడగ్గా.. వెంటనే ఓకే చేశారట. కథ ఇంకా వినలేదని.. కానీ చిరంజీవితో సినిమా అవకాశం వస్తే ఎవరు వదులుకుంటారు. రెండు పడవల మీద ప్రయాణం చేసే ఆలోచన ఏమి లేదు.. కానీ చిరంజీవి సినిమా కాబట్టి చేస్తున్నా అని అన్నారు కార్తీక్.





## అమ్మమ్మల కాలంనాటి చిట్కా..!

చాలా మందికి పడుకునే ముందు పాదాలను మసాజ్ చేసే అలవాటు ఉంటుంది. కొందరు కొబ్బరి నూనెతో చేస్తారు.. మరికొందరు నెయ్యితో చేస్తారు. ఈ రకమైన మసాజ్ చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. నెయ్యితో పాదాలను మసాజ్ చేయడం వల్ల మరిన్ని ప్రయోజనాలు లభిస్తాయి. కానీ ఇటీవలి కాలంలో ఎవరూ ఈ పురాతన పద్ధతిపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. కానీ ఒకప్పుడు చాలా మంది ప్రతి రాత్రి పడుకునే ముందు తమ పాదాలకు నెయ్యి రాసుకునే పద్ధతిని అనుసరించేవారు. దీని వెనుక అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి మరీ. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడతాయి. కాబట్టి ఇది ఎలాంటి సమస్యలకు ప్రయోజనకరంగా ఉంటుంది? ఈ పురాతన పద్ధతిని ఎందుకు అనుసరించాలో ఇక్కడ తెలుసుకుందాం..రోగనిరోధక శక్తిని పెంచుతుంది

పాదాలకు నెయ్యి రాయడం వల్ల శరీరం నుంచి విషాన్ని బయటకు పంపి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. నెయ్యిలో ఉండే విటమిన్లు %ూ, ఐ, జు% మొదలైన పోషకాలు రోగనిరోధక శక్తిని మరింత పెంచడానికి పనిచేస్తాయి. ముఖ్యమైన కొవ్వు ఆమ్లాలు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడమే కాకుండా వ్యాధులు, ఇన్ఫెక్షన్లను నివారించడంలో కూడా సహాయపడతాయి. రోగనిరోధక శక్తి పెరిగినప్పుడు సీజనల్ జలుబు, ఫ్లూ వంటి అనేక సమస్యలు దూరంగా ఉ ంటాయి.

పగిలిన మడమల నివారణ

పాదాలు ఎక్కువగా నేలపైనే ఉండటం వల్ల, పర్యావరణ కారకాల వల్ల చర్మం క్రమంగా పొడిగా, గరుకుగా మారుతుంది. నెయ్యి ఇటువంటి సమస్యలకు గొప్ప పరిష్కారం. ఇది తేమ లక్షణాలను కలిగి ఉంటుంది. చర్మానికి పోషణను అందిస్తుంది. ఇది చర్మాన్ని మృదువుగా చేస్తుంది. అంతేకాకుండా పగిలిన మడమలకు నెయ్యితో మసాజ్ చేయడం వల్ల పగిలిన మడమల రూపాన్ని కూడా తగ్గించవచ్చు. ఇది పాదాలపై చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇందుకోసం ముందుగా పాదాలను గోరువెచ్చని నీటితో కడిగి ఆరబెట్టాలి. ఇవి పూర్తిగా ఆరిపోయాక కొంచెం నెయ్యిని తీసుకొని పాదాలకు అప్లై చేసి బాగా మసాజ్ చేయాలి.రక్త ప్రసరణను పెంచుతుంది

అరికాళ్ళపై ఉన్న నరాల చివరలు, రిఫ్లెక్సాలజీ పాయింట్లు మన శరీరంలోని వివిధ వ్యవస్థలు, అవయవాలకు అనుసంధానించబడి ఉంటాయి. అరికాళ్ళను మసాజ్ చేసినప్పుడు ఆ పీడన బిందువులు ప్రేరేపించబడతాయి. ఇది శరీరమంతా రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. రక్త ప్రసరణ పెరగడం వల్ల కణాలు, కణజాలాలు ఆక్సిజన్ ద్వారా అవసరమైన పోషకాలను సరిగ్గా పొందుతాయి. అంతేకాకుండా పాదాలను నెయ్యితో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. మనస్సు ప్రశాంతంగా, విశ్రాంతిగా ఉంటుంది.

నిద్ర సంబంధిత సమస్యలకు చెక్

మనకు నిద్ర చాలా ముఖ్యం. సరైన నిద్ర రాకపోతే, రాత్రిపూట పాదాలకు వెన్న లేదా నెయ్యి రాసి మసాజ్ చేయడం మంచిది. ఇది మంచి నిద్ర పొందడానికి సహాయపడుతుంది. శరీర శక్తి కూడా సమతుల్యంగా ఉంటుంది. ఒత్తిడి తగ్గుతుంది. నాడీ వ్యవస్థ విశ్రాంతి పొందుతుంది. ఫలితంగా ఎటువంటి ఆలోచనలు లేకుండా నిద్రపోవచ్చు. అంతేకాదు, కాలుష్యం కారణంగా వివిధ విషపదార్థాలు మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. కాబట్టి దీని నుంచి ఉపశమనం పొందడానికి పాదాలకు మసాజ్ చేయడం మంచిది. ఇది శరీరం నుంచి హానికరమైన అంశాలను తొలగిస్తుంది.

గమనిక: ఇందులో అందించిన సాధారణ సమాచారం కోసం మాత్రమే. దయచేసి దీనిని అనుసరించే ముందు నిపుణులను సంప్రదించండి.



## చింత ఆకులతో షుగర్ కు చెక్.. కళ్లు చెదిరే ఆరోగ్య ప్రయోజనాలు! తెలిస్తే.

చింతపండు, చింతకాయలు మాత్రమే కాదు..చింత ఆకులు కూడా అద్భుతమైన రుచి, ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అవును చింత ఆకులను తినటం వల్ల చెప్పలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. చింతపండు ఆకుల రసం తీసుకోవడం వల్ల రక్తహీనత నయమవుతుంది. దీంతో ఫ్రీ రాడికల్స్ సమస్య కూడా దూరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. చింత ఆకుల రసంతో ప్లాస్మోడియం ఫాల్సిపరం అనే సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధించే శక్తి ఉంది. ఈ సూక్ష్మజీవి మలేరియాకు కారణమవుతుంది. చింత ఆకుల రసం తీసుకోవడం వల్ల శరీరంలోని జీర్ణ సమస్యలను తొలగించడానికి సమర్థవంతమైన ఔషధంగా పనిచేస్తుంది. ఇది ఫైబర్ జీర్ణక్రియ ప్రక్రియను బాగా ఉంచుతుంది. తరచుగా ఆకలి సమస్య తగ్గుతుంది.చింత ఆకులలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ సి లోపం వల్ల కలిగే ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. గాయాలు లేదా చర్మ వ్యాధులపై చింత ఆకుల రసాన్ని పూయడం వల్ల అవి త్వరగా నయం అవుతాయి. దీని యాంటీసెప్టిక్ లక్షణాలు చర్మంపై రక్షణ కవచంగా పనిచేస్తాయి. అంతేకాదు.. మధుమేహం ఉ న్నవారు చింత ఆకులను తమ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి.

## దుమ్మురేపిన భారత బౌలర్లు.. టీమిండియా టార్గెట్ ఎంతంటే?

ఆసియా కప్ గ్రూప్-ఎ మ్యాచ్‌లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 127 పరుగులు చేసింది. సాహిబ్‌జాదా ఫర్హాన్ 40, షాహీన్ షా అఫ్రిది 33 పరుగులు చేశారు. భారత్ తరఫున కుల్దీప్ యాదవ్ మూడు వికెట్లు పడగొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్ తలా 2-2 వికెట్లు పడగొట్టారు.9వ స్థానంలో బ్యాటింగ్ కు వచ్చిన షాహీన్ షా అఫ్రిది 4 సిక్సర్లు కొట్టి 33 పరుగులు చేసి పాకిస్తాన్ జట్టును 20 ఓవర్లలో 127 పరుగులకు చేర్చాడు. అబ్రార్ అహ్మద్ నాటౌట్ గా నిలిచాడు. పాకిస్తాన్ తరఫున ఫఖర్ జమాన్ 17, ఫహీమ్ అష్రఫ్ 11, సాహిబ్జాదా ఫర్హాన్ 40 పరుగులు చేశారు. మిగతా బ్యాట్స్ మెన్ ఎవరూ 10 పరుగుల మార్కును కూడా అందుకోలేకపోయారు.మొదటి వికెట్: హార్దిక్ పాండ్యా మొదటి బంతిని వైడ్‌గా బౌలింగ్ చేశాడు. తరువాతి బంతికి అతను సైమ్ అయూబ్ వికెట్ తీసుకున్నాడు. అయూబ్ క్యాచ్ ను జస్ప్రీత్ బుమ్రా తీసుకున్నాడు.

రెండవ వికెట్: మ్యాచ్ రెండో ఓవర్లో, పాండ్యా వేసిన బంతికి మహమ్మద్ హారిస్ క్యాచ్ ఇచ్చి బుమ్రా భారత్ కు రెండో విజయాన్ని అందించాడు.

మూడో వికెట్: ఎనిమిదో ఓవర్ నాలుగో బంతికి అక్షర్ పటేల్ జమాన్‌ను తిలక్ వర్మ క్యాచ్‌తో అవుట్ చేశాడు. జమాన్ 15 బంతుల్లో 17 పరుగులు చేశాడు.

నాల్గవ వికెట్: 10వ ఓవర్ చివరి బంతికి అభిషేక్ శర్మ బౌలింగ్‌లో సల్మాన్ అలీ అఘా ఇచ్చిన క్యాచ్‌ను అక్షర్ అందుకున్నాడు. సల్మాన్ కేవలం 3 పరుగులు మాత్రమే చేయగలిగాడు.

ఐదో వికెట్: 13వ ఓవర్ నాలుగో బంతికి హసన్ నవాజ్ (5)ను కుల్దీప్ యాదవ్




అవుట్ చేశాడు.

ఆరో వికెట్: ఆ తర్వాతి బంతికే కుల్దీప్ మొహమ్మద్ నవాజ్ (0)ను ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేశాడు. ఫహీమ్ అష్రఫ్ కుల్దీప్ హ్యాట్రిక్ తీయనివ్వలేదు.

ఏడో వికెట్: 17వ ఓవర్ మొదటి బంతికే సాహిబ్‌జాదా ఫర్హాన్‌ను కుల్దీప్ అవుట్ చేశాడు. ఫర్హాన్ 44 బంతుల్లో 40 పరుగులు చేశాడు.

ఎనిమిదో వికెట్: 18వ ఓవర్ నాలుగో బంతికి ఫహీమ్ అష్రఫ్‌ను వరుణ్ చక్రవర్తి ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేశాడు. ఫహీమ్ 14 బంతుల్లో 11 పరుగులు చేశాడు.

తొమ్మిదవ వికెట్: జస్‌ప్రీత్ బుమ్రా 19వ ఓవర్ చివరి బంతికి సుఫియాన్ ముఖీమ్‌ను బౌల్డ్ చేశాడు.

పాకిస్తాన్: సయీమ్ అయూబ్, సాహిబ్జాదా ఫర్హాన్, మహ్మద్ హారిస్ (వికెట్ కీపర్), సల్మాన్ అఘా (కెప్టెన్), ఫఖర్ జమాన్, హసన్ నవాజ్, మహ్మద్ నవాజ్, ఫహీమ్ అష్రఫ్, షాహీన్ అఫ్రిది, అబ్రార్ అహ్మద్, సుఫ్యాన్ ముఖీమ్.

భారత్: అభిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి.

## భారత్-పాక్ మ్యాచ్ మొదటి బంతికే రికార్డు.. చరిత్ర సృష్టించిన హార్దిక్ పాండ్యా

ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా ఒక చారిత్రాత్మక రికార్డును నెలకొల్పాడు. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ హార్దిక్ పాండ్యా మ్యాచ్ తొలి బంతికే పాకిస్తాన్‌కు పెద్ద షాక్ ఇచ్చాడు. పాకిస్తాన్‌పై ఇంతకు ముందు ఏ భారత బౌలర్ కూడా సాధించని ఘనతను హార్దిక్ పాండ్యా సాధించాడు.హార్దిక్ పాండ్యా అద్భుతం

మ్యాచ్ ప్రారంభంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ బాధ్యతను హార్దిక్ పాండ్యాకు అప్పగించాడు. దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో భారీ జన సందోహం, వారి ఉత్సాహం మధ్య హార్దిక్ తన తొలి బంతికే అద్భుతం చేశాడు. పాకిస్తాన్ ఓపెనర్ సైమ్ అయూబ్ పాండ్యా బంతిని స్క్వేర్ డ్రైవ్ చేయడానికి ప్రయత్నించాడు. అయితే, బంతి నేరుగా పాయింట్‌లో ఉన్న జస్‌ప్రీత్ బుమ్రా చేతుల్లోకి వెళ్లింది. బుమ్రా ఎలాంటి మిస్టేక్ చేయకుండా అద్భుతమైన క్యాచ్ పట్టి సైమ్ అయూబ్‌ను పెవిలియన్‌కు పంపాడు.

ఈ వికెట్‌తో హార్దిక్ మ్యాచ్‌లో భారత్‌కు తొలి విజయాన్ని అందించడమే కాకుండా, ఒక స్పెషల్ రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన పోరులో, ఒక భారత బౌలర్ ఇన్నింగ్స్ తొలి బంతికే వికెట్ తీయడం ఇదే మొదటిసారి. దీంతో హార్దిక్ క్రికెట్ చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని సృష్టించాడు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..